



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 266

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 1 మార్చి 2024


## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఏ.ఎండి. ఇంతియాజ్





**అమరావతి,కలంకౌంటర్ :** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఏ.ఎండి. ఇంతియాజ్. స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఇంతియాజ్, సెర్ప్ సీఈవోగా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఇంతియాజ్. ఈ కార్యక్ర మంలో వైఎస్ ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కర్నూలు మేయర్ బి.వై.రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బందోబస్తుకు 465 కంపెనీల సిఏపిఎఫ్ బలగాలు అవసరం

● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



**వెలగపూడి,కలంకౌంటర్ :** త్వరలో జరగనున్న పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 465 కంపెనీల సిఎపిఎఫ్(సెంట్రల్ ఆర్మర్డ్ పోలీసు ఫోర్సెస్) బలగాలు అవసరమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి కేంద్ర హెూంశాఖ కార్యదర్శికి చెప్పారు.గురువారం ఢిల్లీ నుండి కేంద్ర హెూంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా వివిధ రాష్ట్రాల సిఎస్,డిజిపి,సిఇఓ,హెూం సెక్రటరీలతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు 465 కంపెనీల సిఏపిఎఫ్ బలగాలు,58 కంపెనీల ఎస్ఏపి(స్పెషల్ ఆర్మర్డ్ ఫోర్సెస్) బలగాలు అవసరం ఉందని వివరించారు. ఎస్ఏపికు సంబంధించి ప్రస్తుతం 32 బలగాలు మాత్రమే ఉన్నాయని కావున మరో 26 కంపెనీల ఎస్ఏపి బలగాలను పంపాలని హెూం సెక్రటరీ ఎకె భల్లాకు సిఎస్ జవహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా, హెూంశాఖ కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్త,అదనపు డిజిపి అతుల్ సింగ్,స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో డైరెక్టర్ యం.రవి ప్రకాశ్,డిఐజి సెంతిల్ కుమార్, హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయ్ కుమార్ పాల్గొన్నారు. డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి వర్చువల్ గా పాల్గొన్నారు.

## జగనన్న గుండెల్లో వాలంటీర్లకు ప్రత్యేక స్థానం - మంత్రి తానేటి వనిత



**దేవరపల్లి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుండెల్లో వాలంటీర్లకు ప్రత్యేక స్థానం ఉందని.. ఇక అంతకు మించిన అవార్డులు, రివార్డులు ఏం అవసరముందని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. వాలంటీర్లకు అవార్డులు, రివార్డులు అనేవి వారి ప్రతిభ, పనితీరు ఆధారంగా వస్తాయన్నారు. వాలంటీర్లు జీతం కోసం పనిచేసే ఉద్యోగులు కాదని.. గౌరవ వేతనం తీసుకుంటూ ప్రజా సేవ చేస్తున్నారని తెలిపారు. గురువారం దేవరపల్లి మండలం దేవరపల్లిలో ఎంపిడిఓ కార్యాలయం ఆవరణ లో నిర్వహించిన ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం మండలస్థాయి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని 310 మంది వాలంటీర్లకు అవార్డులు ప్రదానం చేసి పేరు పేరున పలకరించారు. గ్రామాల వారీగా అందరి వాలంటీర్లకు సన్మానం చేసి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా హెూం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ సువర్ణయుగం నెలకొల్పారని తెలిపారు. అవార్డు లు వచ్చినా, రాకపోయినా వాలంటీర్లు అందరూ సేవా వజ్రాలే అని అన్నారు. దేవరపల్లి-2 సచివాలయానికి చెందిన కొమ్మర రాధ, త్యాజంపూడి సచివాలయానికి చెందిన మారుమూడి చంద్రకళలకు సేవా వజ్ర అవార్డులు రావడం పై హెూంమంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డికి ప్రజా ప్రతినిధులు, నాయకులకు కంటే వాలంటీర్లు ఎక్కువ ఇష్టం అని తెలిపారు. అవినీతి, వివక్షకు తావు లేకుండా సేవలందిస్తున్న వాలంటీర్ల సేవలను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా అవార్డులను అందించడం జరుగుతోందని తెలిపారు.







## శ్రీ మద్ది విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తిరుణాల వేడుకల్లో పాల్గొన్న జూలకంటి



**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలోని శ్రీ మద్ది విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరణాల మహోత్సవం సందర్భంగా గురువారం దేవాలయంలో జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ శ్రీ మద్ది విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులతో 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో భోగభాగ్యాలతో సిరిసంపదలతో వర్ధిల్లాలని అని కోరుకుంటున్నాను అని తెలిపారు. మాచర్ల నియోజకవర్గం లో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలో ప్రజలు త్రాగునీరు, సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న కూడా ఒకసారి కూడా వారి వైపు కన్నెత్తి చూడలేదంటూ ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అలానే శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి దేవాలయంలో భక్తులు ఇబ్బంది పడుతుంటే ఇప్పటికీ ఎమ్మెల్యే పట్టించుకోలేదంటూ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన కార్యకర్తలు నాయకులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 2న తెలుగుదేశం పార్టీలోకి లావు శ్రీ కృష్ణదేవరాయలు

- గురజాలలో జరిగే రా కదలి రా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో చేరిక
- ప్రజా సంక్షేమం, పల్నాడు అభివృద్ధికే నా ప్రతి అడుగు: లావు శ్రీ కృష్ణ దేవరాయలు

**గుంటూరు,కలంకౌంటర్ :** మార్చి 2న గురజాల వేదికగా జరగబోయే 'రా కదలి రా ' సభలో టిడిపిలోకి చేరుతున్నట్లు లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలోకి చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమాన్ని, పల్నాడు అభివృద్ధికి కట్టుబడి మరలా నరసరావుపేట ఎంపీగా పోటీ చేయబోతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ, అభివృద్ధిని సాధించుటకే తన ప్రతి అడుగు, ఆలోచన ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో సాధించుకున్న వాటిని పూర్తి చేసుకోవటంతో పాటుగా రానున్న కాలంలో ఇంకొన్ని మన పల్నాడులో అభివృద్ధి కార్యక్రమాలు సాధించుకోవాలని, వాటికి కట్టుబడి సదా తోడుగా ఉంటానని మరలా ఆశీర్వదించాలని శ్రీ కృష్ణ దేవరాయలు పల్నాడు ప్రజానీకాన్ని కోరారు.

## జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డి.ఎస్.పి ప్రసాద్ రావు..



**బాపట్ల,కలంకౌంటర్ :** చీరాల డి.ఎస్.పి గా భాధ్యతలు చేపట్టిన బేతపూడి ప్రసాద్ రావు గురువారం నాడు జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసినారు. జిల్లా ఎస్పీ చీరాల సబ్ డివిజన్ పరిధిలో జరుగు నేరాలను గురించి, వాటిని కట్టడి చెయ్యడానికి తీసుకోవలసిన చర్యల గురించి చీరాల డి.ఎస్.పి తో చర్చించినారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ రాబోవు సార్వత్రిక ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

## కన్నుల పండుగ శ్రీ జనార్ధన్ స్వామివారి శాంతి కళ్యాణం





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయంలో గురువారం వైభవంగా రాజగోపుర కలశ ప్రతిష్ట, నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట వేదాంతం విష్ణు భట్టాచార్యులు, శ్రీధర్ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి.సాయంత్రం శ్రీ జనార్ధన స్వామివారికి కన్నుల పండుగ శాంతి కళ్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోబైరాగి చౌదరి, ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కలశ ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు





**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడ నగరంలో 2016 కృష్ణా పుష్కరాల సమయం లో తొలగించిన ఆలయాలను, పునః నిర్మాణం చేసిన సందర్భంగా ఇంద్ర కీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో గురువారం ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు కలశ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమములలో వేద పండితుల మంత్రోచ్చారణలు, అర్చక స్వాముల ప్రత్యేక పూజల మధ్య పాల్గొన్నారు. ఏక ముహూర్తం లో అన్ని చోట్ల జరిగిన ఈ క్రతువుల్లో మంత్రి, దేవదాయ శాఖ కమీషనర్ ఎస్. సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహనాధికారి కె. ఎస్. రామరావు స్వయంగా సీతమ్మ వారి పాదాలు ప్రాంతం లో గల శ్రీ దక్షిణాముఖ ఆంజనేయస్వామి ఆలయం, సీతమ్మ వారి పాదాలు, రథం సెంటర్ లో గల బొడ్డు బొమ్మ, శ్రీ కనక దుర్గ అమ్మవారి పాత మెట్లు వద్ద నిర్మించిన ఆంజనేయ స్వామి, వినాయక స్వామి ఆలయం ( తొలి మెట్టు ) వద్ద పూజాదికములలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ కర్తలు బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కృష్ణ, స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య, దేవాదాయ శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ను సన్మానించిన ఎస్పీ



**ఒంగోలు,కలంకౌంటర్ :** పోలీసు శాఖలో చేరి దాదాపు 33 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు అమూల్యమైన సేవలు అందించి పోలీస్ ఉన్నతాధికారులు అభినందనలు పొందుతూ గురువారం పదవీ విరమణ పొందిన ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ .అహ్మద్ భాషా (HC-3963) ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, సుదీర్ఘకాలం పాటు కేటాయించిన అన్ని విధులు చక్కగా నిర్వర్తించడం అభినందనీయమన్నారు. పదవి విరమణ అనంతర జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాక్షించారు. భవిష్యత్లో ఎటువంటి సహకారం అవసరమైనా పోలీసుశాఖ తప్పకుండా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగనంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయనిపేర్కొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ఆందోళన కార్యక్రమాలకు సంఘీభావం తెలిపిన టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము

**గుడివాడ,కలంకౌంటర్ :** ఆర్డీవో కార్యాలయం ముందు కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా పాల్గొన్న టిడిపి - జనసేన పార్టీల నేతలు తమ సమస్యలను రాముకు వివరించిన కార్మిక సంఘాల నాయకులు. అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధిపై విజన్ ఉన్న చంద్రబాబు - నిర్మాణ రంగాన్ని అన్ని రకాలుగా ప్రోత్సహిస్తారని కార్మికులకు భరోసా ఇచ్చిన రాము. వెనిగండ్ల రాము పాయింట్స్ అధికారంలోకి రావడమే లేటు ఇసుక లేకుండా చేసి లక్షల మంది కార్మికుల పొట్ట కోట్టారు.కొత్త ఇసుక పాలసీ తెచ్చి, వైసీపీ నేతల దోపిడీతో ప్రజలపై పెనుబారం మోపారు.ఆఖరికి కష్టపడి పనిచేసి కార్మికులు దాచుకున్న కార్మిక సంక్షేమ బోర్డులోని డబ్బును కూడా ప్రభుత్వం దోచుకుంది. ఇంతటి దుర్మార్గపు ప్రభుత్వం దేశంలో మరేక్కడ చూసి ఉండం. 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల కడుపు మంట ప్రభుత్వానికి తగులుతుంది. జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పాయింట్స్ భవన నిర్మాణ కార్మికులు చేస్తున్న పోరాటానికి జనసేన పక్షాన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం. కార్మికులకు నష్టాన్ని కలిగించే 1214 మెమోను ప్రభుత్వం తక్షణం రద్దు చెయ్యాలి.





కార్మికులను క్షోభ పెట్టిన పార్టీలు నామరూపాలు లేకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు జేమ్స్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి దీవెనలతో ముందుకు వెళతా - బుర్రా





**కందుకూరు,కలంకౌంటర్ :** ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి దీవెనలతో ముందుకు వెళతానని కందుకూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి, కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ నుకందుకూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా ప్రకటించగా గురువారం ఉదయం కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట లో,రాజ గోపురం కలశ ప్రతిష్ట లో పాల్గొని శ్రీ జనార్ధన స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. శ్రీ అంకమ్మ తల్లి ఆలయం వద్ద పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, వైయస్ఆర్సీపీ నాయకులు గణేశం గంగిరెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు మధుసూదన్ యాదవ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్తగా తను నియమించాలని తెలిపారు. శాసనసభ్యులు మహిధర్ రెడ్డి దీవెనతలతో ముందుకు పోతానని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు సూచనలను తీసుకుంటానని తెలిపారు. మంచి శుభదినము రోజున కందుకూరుకు రావడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్తగా రెండు సంవత్సరాల అనుభవం తనకు ఉందని, ఈ ప్రాంతంలో తనకు బంధువులు ఉన్నారని అన్నారు. దిగువ స్థాయి కార్యకర్త నుండి ద్వితీయ శ్రేణి నాయకుల వరకు అందరినీ కలుపుకొని కందుకూరులో వైయస్ఆర్సీపీ జెండా ఎగరవేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తానని తెలిపారు.కందుకూరిని అభివృద్ధి పథంలోకి తీసుకుని వెళ్తానని అన్నారు.

## టీడీపీ పాలన చూసి ఓటు వేయమని అడిగే ధైర్యం ఉందా?- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ





**విజయవాడ,కలంకౌంటర్ :** పద్నాలుగేళ్ల తమ పాలనలో ప్రజలకు మంచి చేశామని ఓటు అడిగే దమ్ము, ధైర్యం చంద్రబాబు, పవన్ కళ్యాణ్కు ఉందా అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సవాల్ విసిరారు. గడచిన నాలుగేళ్ల 10 నెలల్లో మీ కుటుంబానికి మేలు జరిందనుకుంటేనే వైయస్ఆర్సీపీకి ఓటు వేయమని అడిగే దమ్మున్న ఏకైక సీఎం జగన్ అని పేర్కొన్నారు. గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. తాడేపల్లిగూడెంలో నిన్న జరిగిన టీడీపీ, జనసేన జెండా సభ అట్టర్ ఫ్లాప్ అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ల మధ్య మాత్రమే సమన్వయం ఉందని, ఆ రెండు పార్టీల కేడర్ మాత్రం ఎవరి దారి వారిదేగా ఉందని స్పష్టమవుతుందన్నారు. జెండా సభలో వామనావతారం ప్రస్తావన తీసుకురావడం చూస్తుంటే చంద్రబాబు నెత్తిమీద పవన్ తన మూడో కాలు పెట్టి పాతాళానికి తోక్కెసెలా ఉందని ఎద్దేవా చేశారు. ఆరు లక్షల మంది వస్తారని ఏర్పాట్లు చేసుకున్న జెండా సభకు సుమారు ముప్పై వేల మంది రావటం చూస్తుంటే చంద్రబాబు, పవన్ల మీద ప్రజలకు ఉన్న ఆదరణ ఏమిటో అర్థమైపోతుందన్నారు. ముఖ్యంగా చంద్రబాబుని ఆకాశానికి ఎత్తేస్తూ పవన్ చేసిన వ్యాఖ్యలను విన్న కాపు సామాజిక వర్గ ప్రజలు తల కొట్టేసింట్లయ్యిందన్నారు. వంగవీటి రంగాను హత్య చేయించిన దగ్గర నుంచి ముద్రగడ పద్మనాభం కుటుంబానికి చేసిన ద్రోహం వరకు కాపులు మరిచిపోలేదు అన్నారు. అటువంటి చంద్రబాబుని ధీరోదాత్తుడుగా అభివర్ణిస్తూ పవన్ మాట్లాడటం కాపులు గుండెలు మండేలా చేశాయన్నారు. అవినీతి అనకొండ అని గూగుల్లో కొడితే చంద్రబాబు పేరు వస్తుంది. అటువంటి వ్యక్తిపై ఆధారపడాలి ఉండాలని పవన్ చెబుతుంటే జనసైనికులు బాధ పడ్డారని పేర్కొన్నారు. చంద్రబాబు పాలన చూసి ఓటు వేయమని అడిగే దమ్ము ఉందా అంటూ పవన్కు సవాల్ విసిరారు మంత్రి కొట్టు. తనని ఎవరు ప్రశ్నించకూడదు, ఎవరు సలహా ఇవ్వకూడదు అంటూ హెచ్చరించిన పవన్ కళ్యాణ్ జనసెన నాయకుల పట్ల మార్షల్లా వ్యవహరించాడని అన్నారు. దేశం యావత్తు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా సీఎం జగన్ పాలన ఉందన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు ఆయన్నే మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

## భద్రావతి సమేత శ్రీ భావనాఋషిస్వామి ఆలయంలో లోకేష్ పూజలు





**మంగళగిరి,కలంకౌంటర్ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం మంగళగిరి నియోజకవర్గంలోని పలు ఆలయాలను దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషిస్వామి వార్ల విగ్రహప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు లోకేష్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లోకేష్ కు తీర్థప్రసాదాలు అందించారు. అంతకముందు తాడేపల్లి పట్టణంలోని ఎడ్ల ఆంజనేయస్వామిని దర్శించుకుని లోకేష్ పూజలు చేశారు.

## కొండపి నూతన ఎస్సైగా ఎం కృష్ణ బాజీ బాబు బాధ్యతలు స్వీకరణ



**కొండపి, కలంకౌంటర్ :** కొండపి నూతన ఎస్సైగా గురువారం బాధ్యతలు స్వీకరించిన ఎం. కృష్ణ బాజీ బాబు. ఒంగోలు టూ టౌన్ లో విధులు నిర్వహిస్తుండగా బదిలీల్లో భాగంగా కొండేపి ట్రాన్ఫర్ అయినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ బాజీ బాబు మాట్లాడుతూ శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. అక్రమ మద్యం, అక్రమ ఇసుక రవాణా, పేకాట, అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం సిఐ పాండురంగారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు.

## శ్రీ జనార్ధన స్వామి రాజగోపురకలశ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీకాంత్



**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట, నూతన రాజు గోపుర కలశ ప్రతిష్ట కార్యక్రమంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ సమన్వయకర్తల చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి తో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ వేద పండితులు వేద ఆశీర్వచనం, స్వామివారి శేష వస్త్రం, తీర్థప్రసాదాలు అందజేశారు.

# పార్టీ కోసం పాటుపడిన నాయకులు పక్కకు

● ఎన్నికల సీజన్ నాయకులు తెరపైకి ● చిన్నపాటి కార్యకర్తలకు కోలాహలం గా పార్టీ లు ● వర్గాలు గా విడిపోతున్న పార్టీ బద్ధులైన నాయకులు ● విభజించి పాలిస్తేనే ధనలక్ష్మి కరుణ కటాక్షం అంటూ ప్రజల వ్యంగస్త్రాలు

**బాపట్ల ,కలంకౌంటర్ :** బాపట్ల నియోజకవర్గంలో ఎన్నికల వేడి తారా స్థాయికి చేరింది. టీడీపీ బాధ్యులు వేగేసిన నరేంద్ర వర్మను అభ్యర్థి గా ప్రకటన చేయటం పార్టీ క్యడర్ లో జోష్ నింపింది. ఈ క్రమంలో ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇదంతా కొన్ని రోజుల వరకు బాగానే ఉంది. అయితే ఈ సంతోష కర సంఘటనలు పార్టీ కష్ట కాలం లో ఉన్నంత వరకు భుజాన వేసుకొని ఇప్పటి వరకు క్యడర్ కు భరోసా కలిపించి న నాయకులు ఉన్నంత వరకు సాగింది. ఇప్పుడు తెర పైకి మేమున్నాం అంటూ కొందరు నూతన వ్యక్తులు రంగ ప్రవేశం తో నిజమైన నాయకులు ఇప్పుడు కనుమరుగై పోయారు. వారు చెప్పింది పార్టీ లో ఏమి జరగనప్పుడు నిశ్శబ్దం గా ఉండటం మంచిది అని వారు అసమ్మతి తో ప్రక్కన ఉన్నారు. దీనితో అసలు క్యడర్ లో పూర్తి అసంతృప్తి నెలకొని పార్టీ కి వీరు దూరంగా ఉంటున్నారు. దీనితో నటించే నాయకులు హవా ఛంబోల జంబలాగా సాగుతుంది. వేగేసిన కి ఉన్న బాధ్యత పార్టీ కార్యక్రమంలో ఆయన హడావుడి గా ఉండటం తో వీరు ఆడిందే ఆట.. పడిందే పాట అనే విధంగా సాగుతుంది. వీరి కార్యాచరణ వలన ఎంపీ అభ్యర్థి కి వేగేసిన కు కూడా భేదాలు కూడా ఏర్పడే అవకాశం ఉంది అంటూ మండలంలో జోరుగా చర్చ సాగుతోంది. అయితే ఈ మండలంలో ఒక చిన్నపాటి నాయకుడు నాకు కుటుంబం గడవతమే కష్టం గా ఉంది అంటూ విన్నవించగా లక్షల్లో కూడా ముట్టచెప్పారు అనే విషయం మండలంలో హాట్ టాపిక్ గా మారింది. అంతే కాకుండా పార్టీ వ్యతిరేకుల తో ఒక నాయకుడు వరస సమావేశాలు నిర్వహించటం వలన వేరే వర్గం నాయకుల్లో అసమ్మతి తీవ్ర స్థాయి కి చేరింది అని సమాచారం కూడా ఉంది. విభజించి పాలిస్తే వీరి పనికి అడ్డు ఉండదు అని అందరి నాయకుల్లో విభేదాలు సృష్టిస్తున్నారని నాయకుల్ల్ చర్చలు జరువుతున్నాయి.ఇప్పుడు అధికార పార్టీ పై అసమ్మతి తో టీడీపీ కి దగ్గర అవుతున్న నాయకులకి అధికార పార్టీ నాయకుడే వీరికంటే మంచివారని అధికార పార్టీ నాయకుని మీద అసహనం నుండి విశ్వాసం పెంచుకున్నట్లు సమాచారం. దీనికి ప్రధాన కారణం అభిమానం తో పార్టీ నాయకులకు దగ్గర అవుతుంటే వీరిని సదరు ఎన్నికల నాయకుడు దూరంగా పెట్టటం అని వారి మాటల్లోనే ప్రజలు బాహాటంగా వింటున్నారు. అంటే పైకి పార్టీ బలంగా ఉంది అంటూ మేకపోతు గాంబిర్యం ప్రదర్శిస్తూ వేగేసినను పక్కదోవ పట్టిస్తున్నారు అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలే ఎన్నో ఇబ్బందుల మధ్య2దశబ్దాలానంతరం ఇక్కడ సానుకూల పరిణామాలు ఎదురైతే ఇప్పుడు ఈ సీజనల్ నాయకుల చేష్టల వల్ల అధికారం కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయి అని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతే కాకుండా వేగేసిన కష్టానికి ప్రతిఫలం అనుభవించే తరుణంలో ఈ పరిస్థితులు అగమ్యగోచరంగా మారాయి. ఎప్పుడూ అభ్యర్థి గెలుపు పిట్టలవానిపాలెం మండల లోనే జరిగేది. ఈ సారి కూడా టీడీపీ అభ్యర్థి సొంత మండలంలోని ఇలాంటి విషపు పరిస్థితి వలన గడ్డు కాలం ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా వీరిని కట్టడి చేయకపోతే సీనియర్ నాయకులు స్తబ్దత గా ఉంటారు దీనితో ఓటమి చవి చూడాల్సి వొస్తుంది అని విశ్లేషకులు చెబుతున్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని ఓడించండి

● సర్పంచులకు, ఎంపీటీసీలకు,కౌన్సిలర్ కు, కార్పొ రేటర్లకు రాజేంద్రప్రసాద్ పిలుపు ● శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సర్పంచుల ధర్నా ● ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్



**శ్రీకాకుళం,కలంకౌంటర్ :** కేవలం 3వేల రూపాయలుగా ఉన్న సర్పంచ్, ఎం.పీ.టీసీల గౌరవ వేతనాన్ని 15 వేలకు, కేవలం 6వేల రూపాయలుగా ఉన్న ఎంపీపీ , జడ్పిటిసిల గౌరవ వేతనాన్ని30వేల రూపాయిలకు పెంచి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచ్ల సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన సర్పంచుల ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాల రావు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నికైన సర్పంచులు, ఎంపీటీసీలకు 3వేల రూపాయల గౌరవ వేతనం ఉంటే ఎటువంటి రాజ్యాంగ ప్రతిపత్తి లేని వాలంటీర్లకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇవ్వడాన్ని ఖండిస్తూ ఈ చర్య స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, వారికి ఓటేసిన 3.50 కోట్ల గ్రామీణ ప్రజలను అవమానపరిచినట్లేనని భావిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్, ఎంపీటీసీలకు రూ.15, వేల రూపాయల గౌరవ వేతనం, ఎంపీపీ జడ్పిటిసి లకు 30 వేల రూపాయల గౌరవవేతనం ఇవ్వాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చని పక్షంలో రెండు నెలల్లో జరగబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని, వైయస్సార్సీపిని ఓడించడానికి కృషి చేయాలని రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఇది చాలా తీవ్రమైన నిర్ణయం అని తెలిసినా మరో దారి లేక నిర్ణయాన్ని తీసుకున్నామన్నారు. ప్రభుత్వం నిధులు, అధికారాలను, విధులను దొంగిలించారని, అవి తిరిగి ఇవ్వమని రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని పార్టీల వైయస్సార్సీపి, టిడిపి, బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం చివరకు అధికార పార్టీ వైఎస్ఆర్సిపి తో సహా మొదలగు పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ గత మూడు సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు, ఆందోళనలు, పోరాటాలు చేసినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని రాజేంద్రప్రసాద్ విమర్శించారు. 12,918 గ్రామాల్లోని 3 కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, స్థానిక ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయి, అసమర్థులుగా, చేతకాని వారిలా గ్రామాల ప్రజల చేత తీవ్ర నిందలు పడ్డామని, తప్పు మాది కాదని, జగన్ ది అని రాజేంద్రప్రసాద్ అన్నారు. అందుకే మళ్లీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పల్లెలు శిథిలమైపోయి, గ్రామీణ ప్రజలు నాశనమైపోతారని, స్థానిక ప్రజా ప్రతినిధులు అన్యాయమైపోతారని, అందుకే జగన్మోహన్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్పడానికి, గ్రామీణ ప్రజలకు తగిన న్యాయం చేయడానికి ఈ కఠిన నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాజేంద్రప్రసాద్ చెప్పారు. వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ రెండు నెలల్లో జరగబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని, అధికార వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని ఓడించడానికి రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ తీవ్రంగా కృషి చేయాలన్నారు. గ్రామాల, పట్టణ ప్రజలకు జగన్ చేస్తున్న అన్యాయాన్ని సాక్షాదారాలతో సహా వివరించి చెప్పి జగన్ కి వ్యతిరేకంగా ప్రజలతో ఓటు వేయించి ఓడించాలని "జగన్ ఓడితేనే – మన మనుగడ" అనే నినాదంతో అన్ని పార్టీల సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ ఈ రెండు నెలలు చిత్తశుద్ధితో పట్టుదలగా గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేయాలని లక్ష్మీ ముత్యాలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనేపు రామకృష్ణ నాయుడు ,వై.వినోద్ రాజ్ , వాణపల్లి ముత్యాల రావు శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ సంగం అధ్యక్షులు గుండు శంకరరావు, చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, సర్పంచ్ల సంఘం రాష్ట్ర నాయకులు భానుజీ నాయుడు, అప్పలనాయుడు, రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిది జాతీయవాదం..మత వాదం కాదు..

● బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి



**విజయవాడ,కలంకౌంటర్ :** మతం పేరుతో విభజన చేసి ఓట్లు దండుకునే సిద్ధాంతం కాంగ్రెస్ పార్టీ ది అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిప్పులు చెరిగారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మైనారిటీ మోర్చా రాష్ట్ర స్థాయి సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బిజెపిది మతవాదం కాదని, జాతీయ వాదం అన్నారు. దేశం లో ఉన్న అన్ని వర్గాలకు సంక్షేమం అందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ధ్యేయమన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దుతో పాటు మైనారిటీ లకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని పిలుపు ఇచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ 108 ముస్లింలు కు పద్మాలు బిజెపి ప్రభుత్వం అందించిన విషయం ప్రస్తావిస్తూ మైనారిటీ ల్లో నైపుణ్యం ఆధారంగానే అన్నారు. మతం పేరుతో విభజన చేసి లబ్ది పొందాలని కాంగ్రెస్ భావించిందన్నారు. అబ్దుల్ కలాం, బిస్మిల్లా ఖాన్ వంటి వారికి భారత రత్న లు ఇచ్చి గౌరవించిన ఘనత నరేంద్ర మోడీ ది అన్నారు. బిజెపి సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీ లకు ఇచ్చిన ప్రాధాన్యత వివరించారు. మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా తదితరులు ప్రసంగించారు.

# రాజధాని గ్రామాల్లో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పెన్షన్లు పెంపు

**గుంటూరు,కలంకౌంటర్ :** ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పెన్షన్ల పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. అమరావతి రాజధాని గ్రామాల్లో భూమి లేని నిరు పేదలకు ఇచ్చే పెన్షన్ పెంచుతూ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇప్పటి వరకు ఇస్తున్న రూ.2,500 ను రెట్టింపు చేస్తూ రూ.5వేలకు పెంచింది. ఈ మేరకు అధికారులు జీవో విడుదల చేశారు. గతంలో గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో పెన్షన్ పెంచుతానని సీఎం జగన్ హామీ ఇచ్చారు. అమరావతి రాజధాని ప్రాంతంలో ఉపాధి కోల్పోయిన కుటుంబాలకు ఇచ్చే మొత్తాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వం వారికి పెన్షన్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

# నారాయణ నర్సింగ్ హోమ్ హాస్పటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీకాంత్





**సింగరాయకొండ, కలంకౌంటర్ :** సింగరాయకొండ లో యూనియన్ బ్యాంకు ఎదురుగానున్న నారాయణ నర్సింగ్ హోం ప్రారంబోత్సవ కార్యక్రమం లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డితో కలసి పాల్గొన్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గం డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ . ఈ కార్యక్రమంలో డా. తులసి రావు , డా ఆశాలత , బసవయ్య గారు, మాజీ ఏఎంసీ చైర్మన్ అయినాబత్తిన ఘన శ్యాం , దామచర్ల పూర్ణచంద్రరావు , బెల్లం సత్యం నర్సింగ్ హోమ్ యాజమాన్యం తదితర నాయకులు .

# వైభవంగా ముగిసిన భారత్ టెక్స్ 2024

● వాణిజ్య విజయం సాధించిన ఆప్కో, లేపాక్షి ● విదేశీ కొనుగోలుదారుల ఆకర్షణలో ముందంజ



**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** భారత్ టెక్స్ 2024 వైభవంగా ముగిసింది. నాలుగు-రోజుల సందడి ప్రతి ఒక్కరినీ ఆకర్షించింది. ప్రపంచవ్యాప్తంగా దృష్టిని మరల్చింది. ప్రత్యేకించి విదేశీ కొనుగోలు దారుల నుండి గణనీయమైన సంఖ్యలో విచారణలు లభించాయి. భారత్ టెక్స్ 2024కి మకుటాయమానమైన ఎపి పెవిలియన్ అపూర్వ మైన విజయగాథలను నమోదు చేయగలిగింది. పలువురు ఉత్పత్తి దా రులు తమకు ఇంతకు ముందు ఎగుమతి అవకాశాలు దక్కలేదని, ఈ ప్రదర్శన ఫలితంగా నూతన అవకాశాలు లభించాయని ఆనందం వ్యక్తం చేసారు. ఆంధ్రప్రదేశ్ యొక్క వస్త్ర సమర్పణలు ప్రపంచ ఆకర్ష ణను సూచించగా, ఆప్కో చేనేత, లేపాక్షి హస్తకళలు పలువురిని సమ్మోహితులను చేసాయి. ఆంధ్రప్రదేశ్ వస్త్రాలలో పొందుపరిచిన సాంప్రదాయ చేనేత హస్తకళకు ప్రపంచవ్యాప్త డిమాండ్‌ను ఈ సదస్సు నొక్కిచెప్పింది. లేపాక్షి నుండి మంత్రముగ్ధులను చేసే ల్యాంప్ షేడ్స్ ఆసక్తికి కేంద్ర బిందువుగా మారాయి, వారి నైపుణ్యానికి ప్రశంసలు వెల్లువెత్తాయి.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ప్రకారం పంచాయతీ అభివృద్ధి సూచిక (పిడిఐ) ల వివరాలను ఖచ్చితత్వం తో నమోదు చేయాలి - డిపిఓ జి. వి. నారాయణ రెడ్డి



**ఒంగోలు, కలంకౌంటర్ :** జిల్లా పంచాయతీ అధికారి జి. వి. నారాయణ రెడ్డి, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి జాలి రెడ్డి పి. డి.ఐ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మండల విస్తరణాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి సూచిక (పిడిఐ) లో భాగముగా SDG లక్ష్యాలు, పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధి గ్రామం, ఆరోగ్యకరమైన గ్రామం, పిల్లల స్నేహపూర్వక గ్రామం, నీరు తగినంత గ్రామం, స్వచ్ఛమైన & ఆకుపచ్చ గ్రామం, స్వయం సమృద్ధిగా ఉన్న గ్రామం, సామాజిక, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు గుడ్ గవర్నెన్స్ , ఉమెన్ ఫ్రెండ్లీ విలేజ్, అంశములో భాగముగా వివిధ శాఖల డేటా ను పంచాయతీ సెక్రటరీలు పి డి ఐ వెబ్సైటు నందు అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. అలాగే వచ్చే నెల 7 తేదీ లోపు ప్రతి ఒక్కరు అప్లోడ్ చేయాలని సూచించారు..అలాగే గ్రామసభలు నిర్వహించి తదుపరి లైన్ డిపార్ట్మెంట్ లకు డేటా ఫార్వర్డ్ చేయాలనీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏం. పి. డి. ఓ లు, విస్తరణ అధికారులు మరియు పంచాయతీ సెక్రటరీలు తదితర లైన్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు..

# రాష్ట్రానికి రాజధాని లేకపోవడం సిగ్గుచేటు : నారా భువనేశ్వరి



**అనకాపల్లి,కలంకౌంటర్ :** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్ర అనకాపల్లిలో కొనసాగుతోంది. రోలుగుంట మండలం జేపీ అగ్రహారంలో గురువారం ఆమె పర్యటించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన పార్టీ కార్యకర్త సుర్ల దేవుడమ్మ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. టీడీపీ వారి కుంటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. 50 రోజులపాటు యుద్ధం జరగబోతోందని, దాన్ని ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రాజధాని లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. మహిళలను హింసించడమే వైసీపీ ధ్యేయంగా పెట్టుకుందని ఆరోపించారు.

# శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి వేలం పాటల ఆదాయం రూ 65,26,500/-లు



**కామేపల్లి,కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా, జరుగుమల్లి మండలం, కామేపల్లి గ్రామం లో వెంచేసి యున్న శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం లో గురువారం నాడు బహిరంగ వేలంపాట జరిగింది.ఈ వేలంపాటలో గతంలో వచ్చిన ఆదాయం 36,70,400/-కాగా ప్రస్తుతం 65,26,500/- కాగా పెరిగిన ఆదాయం 9ఐటమ్స్ కి గాను 28,56,100/-ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమం లో కందుకూరు ఇన్స్పెక్టర్ జి .ఏ సత్యనారాయణ ఆలయ ఈఓ ఆర్. శివశంకర్ ఆలయ చైర్మన్ సూరంపల్లి. కొండయ్య ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట, రాజగోపుర కలశ ప్రతిష్ట

● ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరులో ప్రముఖ ప్రసిద్ధి చెందిన దేవాలయం శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో గురువారం నూతన ధ్వజస్తంభ పునః ప్రతిష్ట, నూతన రాజగోపుర కలశ ప్రతిష్ట టీటీడీ వేద పండితులు వేదాంతం విష్ణు భట్టాచార్యులు, శ్రీధర్ స్వామి ల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించారు.ఉదయం 5గం స్వామి వారికి స్నాపన,రత్నన్యాసం, గోపుర కలశ స్థాపన,పుణ్యాహం, అగ్నిప్రతిష్ట,కలశారాధన, ఉక్త హోమం,పూర్ణాహుతి వైభవంగా నిర్వహించారు. శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు 58 లక్షల 66 వేల రూపాయలతో నిర్మించిన ఐదు అంతస్తుల రాజగోపురాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.ధ్వజస్తంభం క్రింద ఉంచే సువర్ణ యంత్రానికి ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు శ్రీనివాస దీక్షితులు, అనంత దీక్షితులు ఎమ్మెల్యే మహిధర్ రెడ్డికి, ఎమ్మెల్సీ శ్రీకాంత్ కు తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం, స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు. వేలాదిగా తరలివచ్చిన జనార్ధన స్వామి భక్తులు ధ్వజస్తంభం ప్రతిష్ట, కళాశాల ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని భక్తి పర్వశానికి లోనయ్యారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మ్రోగింది. అనంతరం విచ్చేసిన భక్తులు పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని, శ్రీ జనార్ధన స్వామిని దర్శించుకున్నారు. సాయంత్రం స్వామి వారి శాంతి కళ్యాణం, వీధి ఉత్సవం,ధ్వజారోహణ జరిగింది.భక్తులకు నగర ఆర్యవైశ్యులు, భక్తుల సహకారం తో ఆలయ ఈవో బైరాగి చౌదరి, చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం భక్తులకు అన్నప్రసాద వినియోగం నిర్వహించారు. శ్రీరామ శరణ్ హనుమత్ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన భక్తులకు, సహకరించిన వారందరికీ ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, ఈవో బైరాగి చౌదరి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వేలాదిగా భక్తులుపాల్గొన్నారు.





గోపాలపురం మండలం సగ్గొండ (గోపవరం) గ్రామంలో 65 లక్షల 94 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్బీకేలను ప్రారంభించిన రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత.

-గోపాలపురం,కలంకౌంటర్ :







# విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లో ఎంపీ కేశినేని నాని, ఎం ఎల్ ఏ వెలంపల్లి శ్రీనివాసరావు పర్యటన

–విజయవాడ,కలంకౌంటర్ :

# పద్మశాలీలకు అండగా ఉంటా

## - ఎంపీ వల్లభనేని బాలశౌరి

● గుడివాడలో పద్మశాలీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10.85 లక్షలు మంజూరు



**మచిలీపట్నం,కలంకౌంటర్** : పద్మశాలీ సామాజిక వర్గాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పష్టం చేశారు. గుడివాడలో పద్మశాలీ సామాజిక వర్గం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుంచి రూ.10.85 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎంపీ బాలశౌరి తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలీ సామాజిక వర్గం నేతలు ఎంపీ బాలశౌరిని గురువారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ తమ సామాజిక వర్గానికి చేసిన మేలు మర్చిపోమని నేతలు స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ.. కమ్యూనిటీ హాల్‌ను అన్ని వసతులతో చక్కగా నిర్మించుకోవాలని సూచించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైతే మరిన్ని నిధులు ఇచ్చి అన్ని వసతులతో నిర్మించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. పేదవారు శుభకార్యాలు చేసుకుంటే వారిపై ఆర్థిక భారం పడకూడదని కమ్యూనిటీ హాళ్లను పార్లమెంట్ పరిధిలో నిర్మిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా పార్లమెంట్ పరిధిలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో 13 ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. కమ్యూనిటీ హాళ్లతోపాటు అనేక ప్రాంతాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సమస్యలకు పరిష్కారం, ఇతర సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎంపీ బాలశౌరిని కలిసిన వారిలో గుడివాడ పద్మశాలీ సంఘ నేతలు బిట్ర నరసింహాస్వామి, కొల్లిపాటి గణపతి, శీలం ప్రకాష్, బొడ్డు వాసుదేవరావు తదితరులు ఉన్నారు.

# తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది

●మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు



**మచిలీపట్నం,కలంకౌంటర్** : కృష్ణాజిల్లాపార్లమెంటరీ పార్టీ తెలుగుదేశం అధ్యక్షులు , మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ రావు పత్రికా ప్రకటన గురువారం విడుదల చేశారు. వైఎస్సార్సీపీ దొంగలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయి నిన్న జరిగిన టీడీపీ జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి లోని జగన్, వైసీపీ నేతలకు వణుకు మొదలైంది . రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకం. టీడీపీ జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారం కోసం కాదు 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపాం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలి. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారు. టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ.5తో భోజనం పెడితే జగన్ రెడ్డి వాటిని మూయించారు. కరోనా సమయంలో ఫేస్ మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్ను మానసిక వికలాంగుడిగా ముద్రవేసి చంపారు. వైఎస్సార్సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడు. వై నాట్ 175 అంటున్నాడు జగన్ రెడ్డి ఆయనకు మనం ఎందుకు ఓటు వేయాలో అడుగుతున్నాం, ఆయన ఏం సాధించారు. జాబ్ క్యాలెండర్ ఎక్కడ?, డీఎస్సీ ఎక్కడ?, ఉచిత ఇసుక ఎక్కడ?, వైనాట్ పులివెందుల.. పులివెందులలో జగన్ రెడ్డికి ఓటమి తప్పదు. ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ 6ని ప్రవేశపెట్టాం రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ దగ్గర ఉంది . ప్రజల సొమ్ము దోచుకోకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. సాగునీరు అందించి రైతులను ఆదుకుంటాం, యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. పాలన ద్వారా సంపాదించిన సొమ్మును పేదలకు అందజేస్తాం టీడీపీ జనసేన పొత్తు సూపర్ హిట్.. టీడీపీ విన్నింగ్.. వైకాపా ఖాళీ అన్నారు.



## టిడ్కో ఇళ్ళు లబ్దిదారులకు అందజేసిన మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ,పేర్ని కిట్టు..

–మచిలీపట్నం,కలంకౌంటర్ :

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా ఆరోగ్యం మహా భాగ్యం !!

● రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ మారుమూడి విక్టర్ ప్రసాద్





**మచిలీపట్నం,కలంకౌంటర్** : చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా ఆరోగ్యం మహా భాగ్యం అవుతుందని, దాంతో పాటు క్రమశిక్షణ జీవితం, వ్యాయమం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణం రవీంద్రనాథ్ టాగోర్ ఆడిటోరియంలో ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యములో అను గ్రూప్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంప్ కు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ జీవితంలో విద్య, వైద్యం, నివాసం ఎంతో ప్రాముఖ్యమైనవన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ మూడు అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని గమనించాలన్నారు. యువత చేదు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మహిళల పట్ల మర్యాదగా వ్యవహరించడం నేర్చుకోవాలన్నారు. మంచి ప్రవర్తనతో కన్నవారికి, విద్యను బోధించే ప్రొఫెసర్లకు, యూనివెర్సిటీకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడలు ఆడటం ద్వారా చక్కని దేహారోగ్యం పెంపొందించుకోవాలని సూచించారు.నేటి పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించడం ద్వారా ఎంతో ఉన్నతమైన స్థానానికి తప్పక చేరుకోవచ్చన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం జగన్ ప్రభుత్వం తీసుకొన్న ఒక విప్లవత్మకమైన నిర్ణయం అని ఎస్సి కమీషన్ ఛైర్మెన్ కొనియాడారు. అలాగే పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య సురక్ష కార్డులు జారీ చేసి ప్రజారోగ్యంకు ఎంతో ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి భూమి లేని పేదలకు ఇళ్ల స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించడం ద్వారా సొంతింటి కల ఆయన నెరవేర్చారన్నారు. కృష్ణా యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యములో మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ఆకాక్షించారు. అనంతరం కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి ప్రసంగిస్తూ, 1600 వందల మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ క్యాంపస్ లో విద్య ను అభ్యసిస్తుంటే ఇక్కడ ఆసుపత్రి సౌకర్యం లేని విషయాన్ని గుర్తించిన తానూ డి ఎం డి హెచ్ ఓ దృష్టికి తీసుకువెళ్ళానని వెన-ంవెంటనే స్టాఫ్ నర్స్ ను నియమించి వారంలో ఒక రోజు, ప్రముఖ వైద్యులు ఇక్కడ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రి వైద్యులు ఇక్కడ వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని వైస్ ఛాన్సలర్ జ్ఞానమణి ప్రశంసించారు ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణా, పరిశోధనా విభాగం సమన్వయకర్త డా ఎన్ ఉషా, చిలకలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్, అను గ్రూప్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ మంజుశ్రీ డాక్టర్ వై . గోవర్ధిని, డాక్టర్ మాన్య, డాక్టర్ రమ్య కృష్ణ తదితరులు వివిధ ఆరోగ్య అంశాలపై ప్రసంగించారు. తొలుత మెగా వైద్య శిబిరం ను ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు స్వరూపా, రవి, సేషా రెడ్డి, గోపి, కవిత, సుజయ్, శాంతి కృపా, ప్రయివేట్, టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ భట్టు శ్యామ్ ప్రసాద్ , యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# అనివేటి మండపానికి రూ 40,116/-లు విరాళం

**కందుకూరు, కలంకౌంటర్** : కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ కొన్ననిర్మానం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు కోట్ల రూపాయలతో ఎంతో వైభవంగా జరిగింది. అమ్మవారి ఆలయం ముందు నిర్మించే అనివేటి మండపం నిర్మాణం కొరకు నీలిశెట్టి కిషోర్ కుమార్, ధర్మపత్ని వెంకట సుభాషిణి రూ 40,116/–లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి, అనివేటి మండప నిర్మాణానికి సహకరించిన భక్తులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పబ్బిశెట్టి వరదరాజ,కంకణాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## FORM IV

UNDER THE PRESSAND REGISTRATION OF BOOKSACT, 1867 STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT NEWS PAPER KALAM COUNTER.

| | |
|---|---|
| 1. Place of Publication | : Ponnuru |
| 2. Periodicity of its Publication | : Daily |
| 3. Printer's Name | : Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District- 522 124, Andhra Pradesh. |
| Whether Citizen of India | : Yes |
| Address | : 7th ward, Ponnuru, Guntur District- 522 124, Andhra Pradesh. |
| 4. Publisher's Name | : Chitta Vasavidevi |
| Whether Citizen of India? | : Yes |
| Address | : 7th ward, Ponnuru, Guntur District- 522 124, Andhra Pradesh. |
| 5. Editor's Name | : Chitta Vasavidevi |
| Whether Citizen of India? | : Yes |
| Address | : 7th ward, Ponnuru, Guntur District- 522 124, Andhra Pradesh. |
| 6. Name and Address of Individuals who Own the News Paper and Partners Of Share Holders Holding More than One Percent of the Total Capital | : Chitta Vasavidevi<br>: 7th ward, Ponnuru, Guntur District- 522 124, Andhra Pradesh. |

I, Chitta Vasavidevi, hereby declare that the Particulars given above are true to the best of my knowledge and belief.

Date : 29-02-2024

(Sd). Chitta Vasavidevi
Signature ot the Publisher

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com